# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం 18 డిసెంబర్ 2024

Digital Edition




## వారిద్దరు దొరలు..

# మీరు బానిసలా..

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వచ్చిన బాధలు ఎవరికీ రావద్దని ఏకంగా మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం అసెంబ్లీ లాబీలో మంత్రి సీతక్క ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ విషయంపై మీడియా కూడా అంతగా దృష్టి సారించని సమయంలో మంత్రి సీతక్క అసెంబ్లీ లాబీ వద్దకు వచ్చారు. సీతక్క మాట్లాడుతూ.. కేటీఆర్, హరీష్ రావులు తమ చేతులకు బేడీలు వేసుకోకుండా, కేవలం ఆ పార్టీ ఎమ్మెల్యేలకు బేడీలు వేయించి నిరసన వ్యక్తం చేయడం చూసి ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఈ వ్యవహారంతోనే కేటీఆర్, హరీష్ రావుల దొరతనం మరోసారి బయటపడిందన్నారు. నిరసన వ్యక్తం చేయడంలోనూ బీఆర్ఎస్ నేతలో సమానత్వం లేదని, తమ దురహంకారాన్ని కేటీఆర్, హరీష్ లు బయట పెట్టారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కనీసం 10 సార్లు బేడీలు వేశారని, అప్పుడు అధికారుల మీద చర్యలు లేవన్నారు. ప్రస్తుతం రైతుకు బేడీలు వేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు కూడా తీసుకున్నారన్నారు. ఆమాత్రం కూడా తెలియకుండా బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేందుకు తెగ తాపత్రయ పడుతుందంటూ మంత్రి సీతక్క అన్నారు. ఇలా మంత్రి సీతక్క చెప్పగానే, మీడియా లాబీలోని ప్రతినిధులు ఔను నిజమే కదా, మనం గమనించలేక పోయామేనంటూ చర్చించుకోవడం విశేషం. మొత్తం మీద సీతక్క చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

# ఏసీబీకి సీఎస్

## శాంతి కుమారి లేఖ..



ప్రజా గొంతుక డెస్క్ ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో ఆ దిశగా కీలక ముందడుగు వేసింది. గవర్నర్ అనుమతి ఇచ్చిన లేఖను జతచేస్తూ తెలంగాణ సీఎస్ శాంతి కుమారి మంగళవారం ఏసీబీకి లేఖ రాసింది. నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని ఏసీబీకి రాసిన లేఖలో సీఎస్ పేర్కొన్నారు. ఈ–కార్ రేసింగ్ పూర్వాపరాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దీని నిర్వహణకు అప్పటి మంత్రి కేటీఆర్ తీసుకున్న చర్యలు, ప్రజాధనం ఎలా విడుదల చేశారు?, నిబంధనల ఉల్లంఘన ఎలా జరిగిందనే అంశాలపై లోతుగా విచారణ జరపాలని కోరారు. ఆర్‌బీఐఅనుమతి లేకుండా విదేశీ కరెన్సీ చెల్లించడం, ముందుగా డబ్బు చెల్లించి.. రెండు వారాల తర్వాత ఒప్పందం చేసుకోవడం, అది కూడా ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఉల్లంఘించి చేసుకోవడం ఇలా అనేక అంశాలు ఇందులో జరిగిన అక్రమాలు జరిగాయని ప్రభుత్వ పెద్దలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.

# ఎన్టీఆర్ ఘాట్ లేపేసి

## కొత్త అసెంబ్లీ భవనం కడితే బాగుంటుంది



ప్రజా గొంతుక డెస్క్ ఎన్టీఆర్ ఘాట్ లేపేసి కొత్త అసెంబ్లీ భవనం కడితే బాగుంటుంది మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన మీడియాతో చిట్ చాట్ లో మాట్లాడారు. తెలంగాణలో ప్రస్తుతం ఉన్నటువంటి అసెంబ్లీ భవనం చాలా ఓల్డ్ ది అని.. సచివాలయం కొత్తది అని తెలిపారు. సచివాలయం, అసెంబ్లీ పక్క పక్కన ఉంటే పరిపాలనకు చాలా సులభంగా ఉంటుందని తెలిపారు. అందుకే సచివాలయం పక్కన ఉన్నటువంటి ఎన్టీఆర్ ఘాట్, గార్డెన్ ను తొలగించి అక్కడ అసెంబ్లీ భవనం నిర్మిస్తే.. పాలనకు బాగుంటుందని వెల్లడించారు రాజగోపాల్ రెడ్డి. ప్రస్తుతం ఆయన చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయనే చెప్పాలి. దీనిపై ఎన్టీఆర్ అభిమానులు ఏవిధంగా స్పందిస్తారో చూడాలి మరీ.



## నేను కేటీఆర్ ను కలవలేదు..

## అదంతా అసత్య ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్ను పార్క్ హయత్ హోటల్లో కలిసారని వస్తున్న వార్తలపై దివ్వెల మాధురి స్పందించారు. కేటీఆర్ను కలిసారన్న వార్తలపై ఆమె క్లారిటీ ఇచ్చారు. మాధురి రెండు మూడుసార్లు కేటీఆర్ను కలిసారని మీడియా చిట్ చాట్లో చెప్పుకొచ్చినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. బెల్లంకొండా సురేష్ ద్వారా కేటీఆర్ను పార్క్ హయత్ హోటల్లో కలిసారని పేర్కొన్నట్లు ఒక క్లిప్ సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. కేటీఆర్కు పెద్ద పొలిటిషన్ అనే గర్వం ఉండదని.. ఆయన చాలా సరదాగా, జాలీగా ఉంటారని ఆమె తెలిపినట్లు ఆ క్లిప్లో ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయాక కేటీఆర్తో తనకు కాస్త గ్యాప్ వచ్చిందని.. ఆయనను కలవడం లేదని మాధురి తెలిపినట్లు అందులో ఉంది. అందుకు సంబంధించిన క్లిప్ వైరల్ కావడంతో మాధురి రియాక్ట్ అయ్యారు. తనకు బెల్లంకొండ సురేష్ అంటే ఎవరో తెలీదని క్లారిటీ ఇచ్చారు. అసలు ఈ వార్తలు ఎందుకు పుట్టుకొస్తున్నాయో తెలీదని అన్నారు.



## రాష్ట్రపతికి స్వాగతం పలికిన సీఎం రేవంత్

ప్రజా గొంతుక డెస్క్ శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు వచ్చారు. మంగళవారం హకీంపేట్ విమానాశ్రయంలో ఆమెకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిస్వాగతం పలికారు. అక్కడి నుంచి నేరుగా భారీ కాన్వాయ్‌తో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి వెళ్లనున్నారు. తొలుత ఏపీలో ఇవాళ జరిగిన ఎయిమ్స్ స్నాతకోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో సుమారు 49 ఎంబీబీఎస్ విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం ఏపీలోని గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో హకీంపేటకు వచ్చారు. రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ముఖ్యమంత్రి, గవర్నర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, మంత్రులు, అధికారులు ఉన్నారు. ఈరోజు నుంచి ఈ నెల 21 వరకు సికింద్రబాద్‌లోని బొల్లారంలో ద్రౌపది ముర్ము ఉండనున్నారు. ఈనెల 18న రాష్ట్రపతి నిలయంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం, అధికారులు, పౌరులతో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించనున్నారు.



## హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపిన కేశంపేట మండల మాజీ సర్పంచులు

ప్రజా గొంతుక/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల సమస్యను ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించిన సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు కు కేశంపేట మండలం మాజీ సర్పంచులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.మాజీ సర్పంచులు కామ్లెకార్ నవీన్ కుమార్, తలసాని వెంకట్ రెడ్డి, తోట ఆంజనేయులు, తిరుమల రెడ్డి శ్రీనివాస్ హరీష్ రావును వ్యక్తిగతంగా కలిసి, సర్పంచుల ఆర్థిక ఇబ్బందులపై ఆయన తీసుకున్న చొరవకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచులు, హరీష్ రావు చొరవతో పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కారం దిశగా త్వరలోనే చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బోరం కౌసల్య కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండలం దామెర గ్రామానికి చెందిన బోరం కౌసల్య కు 60,000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్కి దిలీప్ ఈ కార్యక్రమంలో ఉప్పునూతల నరసింహ అయితగోని నరసింహ నిమ్మల స్వామి సాతిరి సత్తయ్య సాతిరి మధు తొర్పునూరి గిరి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ను కలసిన తెలంగాణ ఒలంపిక్ సంఘం జిల్లా బాధ్యులు.

ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మంగళవారం జూబ్లీహిల్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛాన్నందించి శాలువాతో ఒలంపిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సీఎంతో తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధి, క్రీడా పాలసీ, క్రీడా యూనివర్సిటీ, స్కూల్ గేమ్స్ తదితర వాటిపై చర్చించారు. సీఎంను కలిసిన వారిలో కరీంనగర్ కు చెందిన ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన పెద్దపల్లి జిల్లా జూడో సంగం ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఒలంపిక్ సంఘం కార్యవర్గ సభ్యులు సిలివేరి మహేందర్ లు ఉన్నారు.

# రైతులను జైల్లో పెట్టడం అమానుషం.పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



మా భూములు ఇవ్వం అన్నందుకు లగచర్ల రైతులను జైల్లో పెట్టడం అమానుషం అని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో గల డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, లగచర్ల రైతులపై కాంగ్రెస్ దమనకాండను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. మేం భూములు ఇవ్వం అన్నందుకు ఆ రైతులపై కేసులు పెట్టి, జైల్లో పెట్టిన సందర్భంలో, ఆ రైతులలో ఒక రైతు గుండె నొప్పి వస్తుందని, ఆసుపత్రికి తీసుకు వెళుతూ, మానవత్వాన్ని మరచిపోయి ఆ రైతుకు సంకెళ్లు వేసి హాస్పటల్ కు తీసుకువెళ్లడం శోచనీయం అన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. రైతు అని చూడకుండా, అందున గిరిజన రైతు, వయస్సు పైబడిన వారు అని చూడకుండా బేడీలు వేసి తీసుకు వెళ్లడం ఎంతవరకు సమంజసం అన్నారు. అసలు ఆ రైతు చేసిన నేరం ఏమిటి, వాళ్ల భూములు ఎటువంటి ఫార్మాసిటీనకు ఇవ్వము, మేము బ్రతకాలి, ఇక్కడ కాకుండా ఎక్కడైనా పెట్టుకోండి అంటే వాళ్ల మీద కక్ష కట్టి వాళ్లను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ, వాళ్లను జైల్లో పెట్టి, వాళ్లను హింసించే విధానాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తా ఉందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. రైతులనే ఆలోచన లేకుండా, దేశానికి అన్నం పెట్టే రైతును ఈ విధంగా హింసించడం చాలా ఘోరమైన విషయమని, ఇటువంటి దాన్ని తప్పకుండా సరిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎవరైనా కూడా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని పూర్తిస్థాయిలో చేయకుండా, రైతుబంధు ఇస్తామని రైతుబంధు ఇవ్వకుండా, కౌలు రైతులకు 12000 ఇస్తామని దాన్ని ఎగ్గొట్టి ఈ విధంగా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో మోసం చేసిందన్నారు. అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతుల ఆదుకోవాలని, అలాగే అమాయకులైన లగ చర్ల రైతులకు న్యాయం చేయాలని, వారిపై పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ కౌన్సిలర్లు పి చంద్రశేఖర్, నాంసాని సరేష్ బాబు, రేవల్లి స్వామి, లైసెటట్టి బిక్షపతి, కో ఆప్షన్ సభ్యులు పహీమ్, రామగిరి చంద్రమౌళి, పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్, బెక్కం ప్రశాంత్, ఖదీర్ ఖాన్, పెద్ది వెంకటేష్, సయ్యద్ జావిద్ ఉద్దీన్, వెన్నం రవీందర్ , పల్లె మధు, వైద శ్రీనివాస్, గొట్టేముక్కుల శ్రీనివాస్, కుక్క మనోజ్, మొలుగూరి సాగర్, సోషల్ మీడియా ఖాదర్, మండల నాయకులు ఎక్స్ ఎంపిటిసి వి శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సలేంద్ర రాములు, మండల యూత్ ఉపాధ్యక్షులు ఆర్ ప్రేమ్ సాగర్, అందుగులపల్లి గ్రామ అధ్యక్షులు దామ సదయ్య, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజేశం, నాయకులు నర్ల అంజయ్య, జనగామ సదయ్య , పలువురు పాల్గొన్నారు.

## అరెస్ట్ చేసి అక్రమంగా జైల్లో పెట్టిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి

/కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు మునుగోడు నియోజకవర్గం
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలోనిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలోచౌటుప్పల మండలం మున్సిపాలిటీ నాయకులు సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మెట్టు మహేశ్వర్ రెడ్డి మండల కార్యదర్శి అల్మాస్పేట కృష్ణ మున్సిపాలిటీ కౌన్సిలర్ తాడూరి పరమేష్ ప్రధాన కార్యదర్శి గుండేబోయిన వెంకటేష్ యాదవ్ పట్టణ యువత అధ్యక్షులు తొర్పునూరి నరసింహ గౌడ్ సీనియర్ నాయకులు కొత్త పర్వతాలు యాదవ్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ ఉడుగు మల్లేష్ గౌడ్ తూర్పుంటి యాదయ్య మాజీ సర్పంచులు సుర్వి మల్లేష్ గౌడ్ కానుగు బాలరాజు వెలువర్తి యాదగిరి బత్తుల సింహాచలం మైనార్టీ నాయకులు అతార్ పాషాచాంద్ పాషా యువ నాయకులుగంజి లింగేష్ నేత చెవగోని మహేష్ గౌడ్ జానీ తదితరులు పాల్గొన్నారు.



## లగచర్ల రైతులపై అక్రమ కేసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో పెట్టడం సిగ్గుచేటు

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో**






మంగళవారం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆధ్వర్యంలో లకచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించడానికి నిరసిస్తూ ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం టిఆర్ఎస్ నాయకులతో కలిసి అందించి నిరసన తెలిపినారు అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని, అన్నింటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల చాలా తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు, పేద దళిత గిరిజనుల రైతులు తరతరాలుగా సాగు చేసుకుంట భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారు అని, స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం , కొడంగల్ లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. ఓసారి ఫార్మా విలేజ్ అని ,మరోసారి ఇండస్ట్రియల్ కారిడారని మాయ మాటలు చెబుతూ ఏదోలాగా రైతన్నల భూముల లాక్కొని అదానికి, సీఎం అల్లుడికి అప్పజెప్పాలని రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి 10 నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా, పేద రైతన్నల పై ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలందరూ గమనిస్తున్నారుఎదురు తిరిగిన రైతన్నల పైన అక్రమ కేసులు పెట్టి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడం జరిగిందిరైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అణిచివేత విధానాలను నిరసిస్తూ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ నల్మాస్ కాంతయ్య , మంచిర్యాల పట్టణ అధ్యక్షులు గాదె సత్యం , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేష్ , నాయకులు గోగుల రవీందర్ రెడ్డి, శ్రీరాముల మల్లేష్, సుంకరి రమేష్,తోట తిరుపతి,శ్రీపతి శ్రీనివాస్,ఎడ్ల శంకర్, పడాల శ్రీనివాస్,కార్ల తిరుపతి, పెంట ప్రదీప్, రమణ రావు,ఖలీల్, నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బన్న, కౌన్సిలర్లు వంగ తిరుపతి,బేర సత్యనారాయణ,నాయకులు మెరుగు పవన్,హైమద్,బండి రమేష్,గుంట జగ్గయ్య,ఆకునూరి సంపత్,జనార్ధన్,గరిసే భీమయ్య, జాడి భానుచందర్, ఎండి రఫీ ఖాన్,కుమ్మం రాజేశ్వర్ రెడ్డి, రవి గౌడ్, మరియు హాజీపూర్ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, సాగి వెంకటేశ్వరరావు, కాటంరాజు, కందుల ప్రశాంత్, మాసు శ్రావణ్, ఎండి.షారుక్, శ్రీకాంత్, ప్రవీణ్, అంకుష్, శ్రీకాంత్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫ్లెమింగ్ లాబొరేటరీస్ లిమిటెడ్ అధ్యక్షులు గా శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 17 ( ప్రజా గొంతుక )





మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శివంపేట్ మండలం నవాబ్ గ్రామం గల ఫ్లెమింగ్ లాబరేటరీస్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షులు గా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను ఎన్నుకున్నారు. అనంతరం మేనేజ్మెంట్ వారితో ఇంట్రడక్షన్ మీటింగ్ ఏర్పాటు చేసి యూనియన్ సభ్యులతో కూన శ్రీశైలం గౌడ్ పరిస్థితులను తెలుసుకొని వాటిపై చర్చించి వాటన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి వెంకటేశ్వర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మైసయ్య, దయాకర్, ఎస్. వి. సుబ్బారావు, బి.లక్ష్మణరావు, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి మొబైల్ షాపులోకి దూసుకెళ్లిన లారీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని గాంధీ బొమ్మ సెంటర్ సమీపంలో సోమవారం నాడు తెల్లవారుజామున సుమారు 3:30నిముషముల ప్రాంతంలో టీఎస్05 యూసీ2788 నంబర్ గల లారీ ప్రమాదవైశాత్తు ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న మొబైల్ షాప్ లోకి దూసుకెళ్ళింది. ప్రమాద సమయంలో డ్రైవర్ రాజు ఒక్కడే ఉన్నాడు తనకు స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ మిర్యాలగూడ నుండి ఇసుక లోడ్ కోసం వచ్చినట్లు తెలుస్తుంది,లారీ ఓనర్ షరీఫ్ గా గుర్తించి సమాచారం అందించారు. ప్రమాద సమయంలో ఎవరూ లేకపోవడం, మొదటిగా చెట్టుని ఢీ కొట్టడం వలన ప్రమాద తీవ్రత కొంత తగ్గిందని చెప్పవచ్చు. చెట్టు లేకుంటే పెను ప్రమాదం జరిగేదని స్థానిక ప్రజలు తెలిపారు.

# వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వలిగొండ డిసెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల పరిధిలోని నెమలి కాలువ గ్రామంలో ఉన్న వేంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్ ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జి. హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తేమ శాతం ఆధారంగా రైతులకు మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు ఎవరూ మధ్య దళారులకు, వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మవద్దని, సీసీఐ సెంటర్ లోనే ఎం ఎస్ పి కి అమ్ముకోవాలని సూచించారు.ర్కెతుకు సంబంధించిన పత్తి తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. 48 గంటల్లో ర్కెతుకు డబ్బు జమ చేయాలని ఆదేశించారు.రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వ్యవసాయ శాఖ సహకారంతో తీసుకోవాలని సూచించారు, రైతులతో మాట్లాడి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# తోమాలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి లో మంగళవారం ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఆదేశాల మేరకు సురేంద్ర గౌడ్ మాజీ సర్పంచ్, నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేదవారికి ఇండ్లు మంజూరు సంకల్పం తో, సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రజా నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారి ఆదేశాలతో నియోజకవర్గ నేతృత్వం లో ప్రతి పేదవాడికి ఎస్సీ. ఎస్టి. బీసీలకు ఇందిరమ్మ ఇండ్లు,, సంకల్పంతో పకడ్బందీగా అధికారులతో సర్వే ద్వారా, వివరాలు సేకరిస్తున్నారన్నారు. సర్వే భాగంలో గ్రామంలో నివసించే పెద్దలు. మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా నిరసన లగచర్ల రైతులను విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బి ఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 17 నర్సంపేట

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాను సారం నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలో అంబేద్కర్ విగ్రహాలకి వినతి పత్ర%శీ% అందచేసిన బిఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులులగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ,అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఒడీసీఎంస్ చైర్మెన్ , పట్టణ పార్టీ అద్యక్షులు,జిల్లా పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచ్లు,ఎంపిటిసి, కౌన్సిలర్స్, మండల నాయకులు మండల అనుబంధ కమిటీ బాధ్యులు,యూత్ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పెబ్బేరుపట్టణప్రజాప్రతినిధులకు, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులందరికీ ముఖ్య సమాచారం



ప్రజా గొంతుక పెబ్బేరు

ల గ చర్ల బాధితులకు న్యాయం చేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం. తేదీ 17-12-2004 మంగళవారం ఉదయం 9:30 గంటలకు, పెబ్బేరు లోని కొల్లాపూర్ కమాన్ చౌరస్తా దగ్గర భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి లగచర్ల బాధితులకు న్యాయం చేయాలని నిర స న కార్యక్రమం. చేయడమైనది.లి ఇట్టి కార్యక్రమంలో మున్సిపాల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆప్షన్ సభ్యులు, మార్కెట్ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు సింగల్ విండో చైర్మన్లు,డైరెక్టర్ మాజ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీసీ ఎస్సీ మైనార్టీ సభ్యులు నాయకులు ఈ కార్యక్రమంలో తరుతరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో పోలీస్ కేంద్రాల లిస్టు ఏర్పాటు.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 17:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నేపథ్యంలో మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఒక్కో వార్డుకు సంబంధించిమొత్తం 312 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని దానికి సంబంధించిన లిస్టును స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేశ్వర్,సిబ్బంది ఎం పి ఓ తిరుపతిరెడ్డి, సూపరిండెంట్ నరేందర్ రెడ్డి,సిబ్బంది కార్యాలయ ఆవరణలో ప్రతులను ఏర్పాటు చేయడం జరిగింది.

# కష్టాల్లో తోడుగా నిలుస్తున్న ఏ జే ఆర్ ఫౌండేషన్

వలిగొండ డిసెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు అనారోగ్యంతో గుండె సమస్యతో బాధపడుతున్నారు. కాగా హైదరాబాదులోని కాకతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి బండారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకోని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగజేసి అనంతరం అనంతరం రూ. 20,000/ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ జేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 17 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



( కొత్తగూడెం స్పోర్ట్స్ ) రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల అధికారి పరదామ రెడ్డి అధ్యక్షతన సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్సన్ డేవిడ్ (బాబు) మనీ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించి, సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే జిల్లా బాస్కెట్ బాల్ పురుషుల, స్త్రీల జట్లను ఎంపికలు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా పోటీలకు గాను జిల్లా నలుమూలల నుండి సుమారు 120 బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి అత్యద్భుతమైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో భాగంగా డివైఎస్ఓ ఆఫీస్ స్టాఫ్ తిరుమల రావు, లక్ష్మణ్, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేష్ గుప్తా స్వాతి దంపతుల పెళ్లిరోజు వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 17:



మెదక్ జిల్లా. శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి ప్రముఖ సంఘ సేవకులు, పబ్బ మహేష్ గుప్తా స్వాతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ బగలాముఖి శక్తిపీఠ ఆలయంలో పీఎంజి యువసేన సభ్యులు ఆలయ ప్రధాన పూజారి శ్రీ శాస్తుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. నిత్యం పార్టీలకు అతీతంగా మండల ప్రజలకు సేవ చేయడంలో ముందుండే వ్యక్తి, ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి తీర్చే మనసున్న గొప్ప వ్యక్తిగా అతి చిన్న వయసులోనే నిస్వార్థంగా సేవ చేసే గుణం కలిగిన యువ నాయకుడిగా పేరుగాంచిన పబ్బ మహేష్ గుప్తా, మండల ప్రజలను ఆప్యాయంగా పలకరించుతూ అనునిత్యం శివంపేట మండల అభివృద్ధికి తన సొంత నిధుల నుండి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడటం జరిగింది. మండల ప్రజలకు ఇలా సేవ చేసే నాయకుడు దొరకడం అదృష్టమని పీఎంజి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పీఎంజి యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# రామ నామం అమోఘమైనది, అజేయమైనది

\- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

గజ్వేల్ డిసెంబర్ 17 ( ప్రజా గొంతుక )



ధనుర్మాసంలో వచ్చే పునర్వసు నక్షత్రం శ్రీరాముడు జన్మించిన నక్షత్రం పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో మంగళవారం నాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...రామ నామం అమోగమైనది, అజేయమైనది, అజరామరమైనదన్నారు. శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. అటువంటి రామ నామాన్ని ప్రతి ఒక్కరు ప్రతిరోజు స్మరించి లిఖించాలని కోరారు. శాశ్వతమైంది నామం రామనామం అక్కటే అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ హనుమంత రావు భువనగిరి.డిసెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి.





వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో నమ్మకంతో వచ్చే రోగులకు వైద్యులు,సిబ్బంది అందుబాటులో వుంటూ మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం రోజు రామన్నపేట లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది ఉన్నారని,ఆబ్సెంట్ అయిన సిబ్బందిని గురించి ఆరా తీశారు. డాక్టర్ వి. ఆదిలక్ష్మి సంవత్సరము నుండి విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు,తొలగించడానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 60% సిబ్బందికి లీవు మంజూరీ చేసిన సూపర్నెంట్ ను పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ లీవ్ పై వెళ్తే హాస్పిటల్ కు వచ్చే రోగుల పరిస్థితి ఎవరు పట్టించుకుంటారని సూపర్నెంట్ ని ప్రశ్నించారు.ఎమర్జెన్సీ వార్డును పరిశీలించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఓ. పి రిజిస్టర్ను కూడా పరిశీలించారు.ఫార్మసీలో మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ల్యాబ్ లో ఏ ఏ టెస్టులు నిర్వహిస్తున్నారని ఆరా తీశారు.ఆసుపత్రికి వచ్చిన రోగులకు టెస్టుల కోసం ప్రైవేటు ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వైద్య సదుపాయాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది పేషెంట్లు వస్తారని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మందుల కొరత లేకుండా చూడాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు.ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆసుపత్రికి వచ్చిన పేషంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ వారికి అందుతున్న వైద్యం గురించి పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ లకు అందుబాటులో లేని చికిత్సలు పేషెంట్ లను హైదరాబాద్ కు రిఫర్ చేయాలన్నారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలనరు

# ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్

వలిగొండ డిసెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి






వలిగొండ మండలం లోని లోతూకుంట ఆదర్శ పాఠశాల లో సందర్శించిన అఖిల భారత యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ వలిగొండ మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడే సందర్భంలో ఇలాంటి ఘటనలు ఇంతకుముందు కూడా జరిగాయని మాకు తెలిసింది అని విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని కోరారుఅదేవిధంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్న భోజనంలో నాణ్యత లేని కారణంగా విద్యార్థులు ఇంటి నుంచి లంచ్ బాక్సులు తెచ్చుకుంటున్నారని వాటిపైన కూడా దృష్టి పెట్టి మధ్యాహ్న భోజనం అమలులో నూతన డైట్ అమలు చేయాలని అన్నారుయూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వరుణ్ గౌడ్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అనేక మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్న టీచర్లు చేసే తప్పిదాల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు అనంతరం మండల విద్యాధికారి భాస్కర్ కి విద్యారంగ సమస్యల పై వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి చరణ్, గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బుగ్గ ఉదయ్,ఓర్స్ మనోజ్, అరుణ్, లింగస్వామి, దుర్గ, బాల్ నరసింహ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు

# అవినీతి అక్రమాలకు భూకబ్జాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలిమత్తు పదార్థాల పట్ల యువతను మేల్కొల్పాలి

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 17 నర్సంపేట



సమాజంలో పెరిగిపోతున్న అవినీతి అక్రమాలకు ప్రభుత్వ భూముల కబ్జాలకు వ్యతిరేకంగా పేదలను సమీకరించి యువత పోరాడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈరోజు ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో పట్టణ యూత్ సమావేశం బాధ్యులు బండారి మల్లేష్ అధ్యక్షతన నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ పెరిగిన జనాభా కనుగుణంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు పెట్టుబడి దారి వర్గాల కనుసన్నల్లో పనిచేస్తూ పాశ్చాత సంస్కృతిని పెంపొందిస్తూ విచ్చలవిడిగా మత్తు పానీయాలను డ్రగ్స్ అశ్లీల చిత్రాలను ప్రోత్సహిస్తూ యువతను తప్పుదోవ పట్టిస్తూ చెడు వ్యసనాల వైపు మళ్లిస్తున్నారని ఈ క్రమంలో యువత శక్తి మొత్తం నిర్వీర్యం అవుతున్నదని మరోవైపు అర్హులైన ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ అసైన్డ్ భూములను అంగ అర్థ బలం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ అండదండలతో ఆక్రమించుకొని యదేచ్ఛగా అమ్మకాలు కొనుగోలు చేపడుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నిలువ నీడ లేక పేదలకు వైపు ఇంటి స్థలాలు ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లు గడిస్తున్న వారికే ప్రభుత్వ యంత్రాంగం అండగా నిలుస్తున్నదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ భూముల రక్షణకు యువతలో చేతన నింపేందుకు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు పోరాటాలను నిర్మించాలని అందులో యువత ముందు పీఠాన నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు ఈర్ల రాజు కసుబాల సతీష్ బెజ్జంకి రాజేష్ గడ్డం పవన్ కళ్యాణ్ రతన్ కుమార్ రాజు కుక్కల కార్తీక్ యాకయ్య రాజేష్ బాబా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మాల జేఏసి అద్వర్యంలో అసెంబ్లీ ముట్టడి

/ శేపూరి నరసింహా మాల జేఏసి రాష్ట్ర నాయకులు ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



మొన్న జరిగిన మాదిగ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు మాదిగల వాదనలో వారి పోరాటంలో బలముందని న్యాయం ఉందని మాట్లాడటాన్ని యావత్తు మాల సమాజం తీవ్రంగా ఖండిస్తుందని మాల జేఏసి రాష్ట్ర నాయకులు శేపూరి నరసింహా అన్నారు. ఆయన మాట్లాడుతూ మేము ఆనాటి నెహ్రు, ఇందిరా గాంధీ నుండి మాలలంత కూడా ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్న సంగతి మీకందరికి తెలుసు మొన్నటికి మొన్న జరిగిన ఎన్నికలలో మొత్తం మాదిగ సమాజం బిజెపి వైపు ఉండాలని మందకృష్ణ మాదిగ బహటంగా పిలుపు ఇస్తే మాలలందరం కాంగ్రెస్ పార్టీ వైపు నిలబడి గంప గుత్తాగా మాఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొస్తే అది మరచిపోయి ముఖ్యమంత్రి మాదిగలకు అన్నింటిలో ప్రాధాన్యత ఇస్తూ వర్గీకరణ ను కూడ ఎలాంటి న్యాయ లిటిగేషన్ లేకుండా చేసి అమలు చేస్తామనడం మా మాల సమాజాన్ని కలచివేస్తుందని అన్నారు. ఒకవైపు బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని చెప్పిన భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ మాటలు నిజమని తెలిసి దేశావ్యాప్తంగా మాలలు కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలబడితె అధికారం లోకి రాగానే ముక్యమంత్రి మాదిగలకు అండగా నిలబడడంతో భాహిరంగంగా ప్రకటించడం పట్ల మాల సమాజం ఆవేదనతో, అక్రోషంతో ఉందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి మరో చంద్రబాబు లాగా బిజెపి అధికార ప్రతినిదిగా మాట్లాడడం విడ్డురంగా ఉందని అందుకు మాల సమాజం రాబోయే రోజుల్లో రాభోవు ఎన్నికల్లో మాసత్తా ఏమిటో చూపిస్తామని ముఖ్యమంత్రి మాట్లాడిన తీరుకు నిరసన గా 19.12.2024 నాడు అసెంబ్లీ ముట్టడిని వేలాది మందితో మాల జేఏసి తరపున చేపడుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వేలాదిగా మాల కార్యకర్తలు తరలిరావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సత్తారి రమేష్ అనమల్ల నాగరాజు,కట్ట శంకర్, వల్లబోతు భాస్కర్,కాసమళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ గౌతమ్ నగర్ లో మేయర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి క్షేత్రస్థాయిలో పరిశీలన.

మేడిపల్లి మండలం/బోడుప్పల్ మున్సిపాలిటీ ప్రజా గొంతుక ప్రతినిధి17 మంగళవారం డిసెంబర్





బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గౌతమ్ నగర్ లోని 20 ఎకరాల భూమిని ,(సర్వే నెంబర్లు 63/26, 63/38) స్థానిక 13 వ వార్డు కార్పొరేటర్ అనిత యాదగిరి ఆధ్వర్యంలో మేయర్ అజయ్ కుమార్ యాదవ్ గారు, డిప్యూటీ మేయర్ స్రవంతి కిషోర్ గారు, కమిషనర్, కార్పొరేటర్ల బృందం,ఎమ్మార్వో ఆధ్వర్యంలో క్షేత్ర సాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా మేయర్ అజయ్ కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ గతంలో నిర్మించినటువంటి ఇండ్లు కాకుండా ఇకపై ఇండ్లను నిర్మిస్తే కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా ఈ గౌతమ్ నగర్ లో ఎలాంటి అక్రమాలు జరిగిన అధికారుల ద్వారా సమాచారాన్ని తీసుకొని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక కార్పొరేటర్ దానగళ్ళ అనిత యాదగిరిగారు, 12వ డివిజన్ కార్పొరేటర్ బొమ్మ కళ్యాణ్ గార్లు మాట్లాడుతూ ఈ గౌతమ్ నగర్ నందు కొన్న భూములన్ని కూడా పేదవారు మాత్రమే కొన్నారు వారికి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను అని వేడుకున్నారు. అలాగే గతంలో తీర్మానం చేసి సీసీ రోడ్లకు అనుమతులు ఇచ్చి ఇప్పుడు మధ్యంతరంగా ఆపేసినటువంటి రోడ్లను పూర్తి చేసే విధంగా అనుమతులు ఇయ్యాలని కోరారుచాలా సంవత్సరాల నుండి ఉన్నటువంటి కొంతమందికి ఇంటి నెంబర్ ఇవ్వాలని కోరాము అది కూడా పెండింగ్ లోనే పెట్టారు అది కూడా సంబంధిత అధికారులు దీని పరిశీలించి వారికి ఇంటి నెంబర్లు వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను.మేడిపల్లి తాసిల్దార్ హసీనా గారు మాట్లాడుతూ నేను వచ్చినప్పటినుండి గౌతమ్ నగర్ లో ప్రతి అంశం దృష్టికి వచ్చింది. దీనికి త్వరలో అధికారుల ద్వారా పూర్తి సమాచారాన్ని తీసుకొని వారం రోజుల్లో చుట్టూ ఒక ఫినిషింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారుఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొమ్మ కళ్యాణ్ కుమార్, సుమన్ నాయక్ కిరణ్ కుమార్ రెడ్డి, జయరాం గారు యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గారు డివిజన్ అధ్యక్షులు సారయ్య గారు, గఫూర్, నాగభూషణం, శంకర్, ఉపేంద్ర చారి, వెంకటేష్, ముత్యాలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు ఎమ్మెల్యే దొంతి కి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 17 చెన్నారావుపేట



చెన్నారావుపేట మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంజూరు చేసినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ గత 10 ఏళ్లు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని కానీ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు.పేద ప్రజలు ఇబ్బందులకు గురి కావొద్దని వైద్యం త్వరగా అందించాలనే దృడ సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో నేడు మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజ నర్సింహ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు..నర్సంపేట నియోజకవర్గ అభి వృద్దే ధ్యేయంగా ఆహోర్నిషలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే దొంతి కి మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో డాక్టర్లు కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జోరు వీరయ్య గౌడ్ యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్ నాయకులు చేవ్వ వెంకన్న మెంతుల రమేష్ నారాయణ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు..

# సిర్రాజు ఇసుక సొసైటీపై ప్రచురించిన తప్పుడు కధనాన్ని ఖండిస్తున్నాం

ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిరూపనకు 329మంది సభ్యులతో ఎక్కడికైనా వస్తాము





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ లోమాజీ జెడ్ పి.టి.సి ఇర్ప శాంత ఆధ్వర్యంలో పంచాయతీ గిరిజన ప్రజల సమక్షంలో పత్రికా ముఖంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇర్ప శాంత మాట్లాడుతూ 2021వ సంవత్సరంలో సారలమ్మ సొసైటీ లక్ష క్వాంటిటీతో ఇసుక రీచ్ తీసుకొచ్చారు, అందులో కేవలం నలభై మంది సభ్యుల లోపు మాత్రమే ఉన్నారు కావున క్వారీ వచ్చిన తరువాత గ్రామసభ ఏర్పాటు చేసి మేము అర్హులైన 450మంది సభ్యులను సారలమ్మ సొసైటీలో సభ్యులుగా చేర్చుకొమ్మని అడిగితే వారు నిరాకరించడం జరిగింది. 2022వ సంవత్సరం వరకు ఈ సొసైటీలో చేర్చుకొమ్మని అర్హులైన సభ్యులు అందరూ కలిసి జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం జరిగింది. అయినా వాళ్ళు మమ్మల్ని సభ్యులుగా చేర్చుకోలేదు. 450మంది సభ్యులు కార్యదర్శి సారమ్మతో 110/-రూపాయలు సభ్యత్వం కట్టాము, అందులో చలానా నంబర్ ఇవ్వని కారణంగా మీరు అర్హులు కాదు అని డి.సి.ఓచెప్పడం జరిగింది. ఈ 450మంది సభ్యులకు కొత్త సోసైటీ కావాలని తిరిగినా మాకు సోసైటీ కాలేదు, ర్యాంప్ వచ్చిన సంవత్సరం తరువాత తిరిగితే మేము అర్హులు కాదు అని చెప్పడం జరిగింది.శిర్రాజు సోసైటీని కొత్తగా కలెక్టర డీ.సి.ఓ ని,కలెక్టర్ ని కలిసి చెప్పగా వారు శిర్రాజు సొసైటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఆ కమిటీలో 329మంది సభ్యులు సభ్యత్వం తీసుకున్నారు. ప్రతీ ఒక్క సభ్యురాలు ఫోటో, సంతకం, ఆధార్, రేషన్ కార్డు జతచేసి పర్సనల్ డిక్లరేషన్ తీసుకోవడం జరిగింది.శిర్రాజు కమిటీలో లేరు సారలమ్మ కమిటీలో సభ్యులే అని అసత్య ప్రచారం చేయడంలో భాగంగా ఓ పత్రికలో 450మంది సభ్యులు వేరే కమిటీలో ఉన్నారని కధనం రాయడంతప్పు.

# 'సర్పంచ్'కు ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు..

తెలంగాణ : రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల కంటే ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లుగా తెలుస్తోంది.




అందుకు సంబంధించి ప్రభుత్వం ప్రాథమిక కసరత్తును సైతం పూర్తి చేసినట్లు తెలిసింది. అన్ని రకాల లెక్కలు వేసుకున్నాకే ఈ నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. గతంలో సర్పంచ్ఎన్నికల కంటే ముందు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఆ దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. సాధారణంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు పార్టీల గుర్తుల ఆధారంగా ఎన్నికలు జరుగుతాయి. పార్టీ గుర్తుల మీద జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటివరకు అధికార పార్టీకే అత్యధిక స్థానాలు దక్కినట్లు గత చరిత్ర స్పష్టంచేస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను సర్పంచ్ ఎలక్షన్స్ కన్నా ముందే నిర్వహిస్తే ప్రభుత్వానికి సానుకూల ఫలితాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనువైన రాజకీయ వాతావరణం ఏర్పడుతుందని అధికార పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.తిరుగుబాటు చేసేందుకు ధైర్యం చేయరనే భావన.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ నుంచి పోటీ చేయడానికి అనేక మంది పోటీ పడుతుంటారు. చివరికి బీ ఫాం దక్కిన వారికి విజయమో, పరాజయమో దక్కుతుంది. మిగతా వారికి రకరకాల పదవులు, ఇతరత్రా హామీలు ఇచ్చి బుజ్జగిస్తుంటారు. అధికార పార్టీ సింబల్పరిలో నిలిచినప్పుడు అభ్యర్థులు ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సాహసించరు. ఎందుకంట మరో నాలుగేళ్లు పార్టీ అధికారంలో ఉంటుంది. అందుకే పార్టీపై నేరుగా తిరుగుబాటు చేసేందుకు నాయకులు ధైర్యం చేయరు. దీనిని గమనంలోకి తీసుకున్న అధికారపార్టీ.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మొదట నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం.సర్పంచ్ ఎన్నికలతో కాస్త తలనొప్పి ఎంపీటీసీ, జెడ్పీటీసీ కన్నా ముందే సర్పంచ్ ఎన్నికలను నిర్వహించాలనే నిబంధన ఎక్కడా లేదని, గతంలో మాత్రం ఆనవాయితీగా సర్పంచ్ఎన్నికలను ముందు నిర్వహించి ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే వారని చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో పార్టీ గుర్తుపై జరిగే ఎన్నికల వైపు ప్రభుత్వం మొగ్గు చూపినట్టు తెలిసింది. కాగా, గతంలోనూ ఓసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ముందుగానే నిర్వహించారని అధికారులు చెబుతున్నారు. అయితే, సర్పంచ్ఎన్నికలు మాత్రం పార్టీలకు అతీతంగా జరుగుతాయి. ఈ ఎన్నికలు రాజకీయ పార్టీలకు కొంత తలనొప్పిగా మారతాయి. పార్టీ బలపర్చిన అభ్యర్థిగా ఒకరు పోటీలో నిలిస్తే మరో ఒకరిద్దరు స్వతంత్రంగా పోటీ చేస్తారు. పార్టీ గుర్తులు ఉండవు. అందుకే ప్రజల్లో గుర్తింపు ఉన్న కులాలు, ఆర్థిక పరంగా స్ట్రాంగ్‌గా ఉన్న వారు పోటీలో ఉంటారు. అటువంటి వారిని అధికార పార్టీలు ముందుగా గుర్తించి బుజ్జగించి మరీ తమ దారికి తెచ్చుకుంటాయి. కొన్నిచోట్ల పార్టీ గుర్తుపై నిలబడిన వ్యక్తులు కాకుండా స్వతంత్రులు అధికంగా గెలుస్తుంటారు. దీంతో తిరిగి వారిని పార్టీలో చేర్చుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. లేకపోతే తర్వాత వచ్చే ఎన్నికల్లో పార్టీ గుర్తుపై నిలబడే అభ్యర్థులకు ఇండిపెండెంట్ల విజయం తలనొప్పిగా మారనుంది. ఇటువంటి ప్రభావం ఉండకూడదనే మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతి మండలానికీ కనీసం ఐదుగురు ఎంపీటీసీలు ఉండాలనే నిబంధన కోసం చట్ట సవరణకూ సిద్ధమైంది. దాని కోసం అధికారులు ఇప్పటికే బిల్లును సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది. కేబినెట్ ఆమోదం పొందాక తక్కువ జనాభా ఉన్న మండలాల్లో ఎంపీటీసీ స్థానాలను విభజిస్తారు. దానికి ముందు బీసీల రిజర్వేషన్‌లకు సంబంధించి ఇంటింటి సమగ్ర సర్వే వివరాల కంప్యూటరీకరణ పూర్తి చేస్తారు. బీసీ డెడికేటెడ్కమిషన్నివేదిక అందిన అనంతరం స్థానిక ఎన్నికలు నిర్వహించనున్నారు.. %ఖా

# భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు భవన నిర్మాణ కార్మికులకు పునాది సదుపాయాలైన మంచినీళు ,, టాయిలెట్లు, ఉచిత భోజన వసతి లేబర్ అడ్డాల వద్ద అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని డిమాండ్ చేశారు.సంఘం సమావేశం.ఈ సమావేశం మంగళవారం శంషాబాద్ పట్టణంలోని ఓకే హెూటల్‌లో నిర్వహించబడింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాల అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులు.ఎస్. బాలరాజు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బి. చంద్రయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఉజ్జని రత్నాకర్ రావు భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు,ప్రవీణ్ కుమార్ గౌడ్ సంఘ ప్రధాన కార్యదర్శ,ఎస్. బాలరాజు మాట్లాడుతూ:భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వసూలు చేస్తున్న సెస్సు రూపంలో వందల కోట్ల నిధులు ఉన్నప్పటికీ, కార్మికుల కోసం ఖర్చు చేయడం లేదని ఆక్షేపించారు.కనీస సదుపాయాలైన మంచినీళ్లు, టాయిలెట్లు, ఉచిత భోజన వసతులు లేబర్ అడ్డాల వద్ద అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల మహాసభలు ఏప్రిల్‌లో శంషాబాద్ లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఇతర ముఖ్య పాల్గొనేవారు సామిడి శేఖర్ రెడ్డి (జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,ఎస్. మల్లేష్ జిల్లా కార్యదర్శి,కే. చందు యాదవ్,హరి సింగ్ నాయక్ (జిల్లా ఉపాధ్యక్షుడు,టి. రామకృష్ణ (సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,బాతరాజు నరసింహ, నర్రగిరి, సక్రు నాయక్ రాములు గౌడ్, కేతరాజు నరసింహ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశం భవన నిర్మాణ కార్మికుల సమగ్ర సంక్షేమం కోసం లేబర్ డిపార్ట్మెంట్ తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది.

# లగచర్ల రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి
అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ





ప్రజాగొంతుక,చౌడాపూర్:లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు చౌడపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మరియు మాజీ జడ్పిటిసి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిని హింసించి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైల్లలో నిర్బంధించి రైతన్నలా చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానీయమైన అనిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని వారిని విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల యువ నాయకులు మఠం రాజశేఖర్, మరికల్ మాజీ సర్పంచ్ పాండురంగయ్య,నర్సింలు,మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శివకుమార్,బెస్త అంజి,కృష్ణయ్య,రమేష్, ప్రభు,నర్సింలు,గౌస్,కృష్ణయ్య,అంజయ్య, కేశవులు,విజయ్,కుమార్, బాలయ్య, విక్కీ,గంగపురి,నర్సింలు, పెద్దయ్య, సత్తయ్య, నరేష్, రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అయ్యప్ప ఆశీస్సులతో.. అందరూ సుభిక్షంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కొత్తూరు లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ
హాజరైన మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిపాల్గొన్న మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్,పిన్నింటి మధుసూదన్ రెడ్డిరిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పడిపూజ

కొత్తూరు డిసెంబర్ 17 (ప్రజా గొంతుక )

అయ్యప్పస్వామి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ లో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు.హరిహర తనయుడు మణికంఠున్ని పంచామృతాలతో అభిషేకించారు.గణపతి, శివయ్య,అయ్యప్ప స్వామి చిత్రపటాలను తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. పలువురు మాల దీక్ష స్వాములు అయ్యప్ప పాటలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్,పిన్నింటి మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు హరి జీవన్ స్వామి,నవపేట్ శేఖర్ గౌడ్ స్వామి,మాదారం నరసింహ గౌడ్ స్వామి,దేపల్లి అశోక్ గౌడ్ స్వామి,కుమారస్వామి గౌడ్ స్వామి,ఎర్రవెల్లి నాగరాజు చారి స్వామి,సోమ్లా నాయక్,దాసరి నరసింహ స్వామి,అల్వాల సురేష్ గౌడ్ స్వామి,నరేష్ గౌడ్ స్వామి, యువ నాయకుడు నవీన్ చారి,తుప్పర రవి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా కందగట్ల రవీందర్, సామల మధుసూదన్



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 17

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు దక్కింది మంగళవారం హైదరాబాద్ హరిహర కళాభవన్ లో టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా వల్లకటి రాజ్ కుమార్ తో పాటు పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా శాయంపేట మండలానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ రాష్ట్ర పద్మశాలి భవన నిర్మాణ ఇన్చార్జిగా నియమితులయ్యారు మరియు మండల కేంద్రానికి చెందిన కందగట్ల రవీందర్ కొప్పుల గ్రామానికి చెందిన సామల మధుసూదన్ టిఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శులుగా పెద్దకోడెపాక గ్రామానికి చెందిన చెందిన వావిలాల వేణుగోపాల్,గట్ల కానిపర్తి చెందిన గుర్రం అశోక్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీగా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు శాయంపేట మండలానికి రాష్ట్రస్థాయి పదవులు రావడానికి కృషిచేసిన టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ వల్లగడ్డ రాజకుమార్ రాష్ట్ర నాయకులు చందా మల్లయ్య, బాసని చంద్రప్రకాష్ తదితరులకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు ఈ సందర్భంగా వారికి పలువురు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా గొంతుక

బుధవారం 18 డిసెంబర్ 2024

# భవన నిర్మాణ కార్మికుల కోసం మౌలిక సదుపాయాలు అందించాలి: ఏఐటీయూసీ డిమాండ్

భవన నిర్మాణ కార్మికుల లేబర్ అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజు డిమాండ్ చేశారు. ఆయన మంచినీళ్లు, టాయిలెట్స్, ఉచిత భోజన వసతి అందించాల్సిన అవసరాన్ని ప్రభుత్వానికి గుర్తు చేశారు.



శంషాబాద్ పట్టణంలో మంగళవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశంలో ఈ డిమాండ్ ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. చంద్రయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు ఉజ్జని రత్నాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. బాలరాజు మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వానికి వసూలు చేస్తున్న సెస్సు నిధులను వృథా చేయకుండా కార్మిక సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. వందల కోట్ల రూపాయలు నిధులు ఉన్నా, వాటిని వినియోగించకపోవడం బాధాకరమని ఆయన విమర్శించారు. ఏప్రిల్‌లో శంషాబాద్‌లో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు బాలరాజు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్, కే. చందు యాదవ్, హరి సింగ్ నాయక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి. రామకృష్ణ, బాతరాజు నరసింహ, నర్రగిరి, సక్రు నాయక్ రాములు గౌడ్, కేతరాజు నరసింహ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకోసం యాప్ లో నమోదు చేసుకోవాలి : పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి డిసెంబర్ 17 (ప్రజాగొంతుక) : ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఈ చక్కటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని %భాజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఇండ్లు లేని ప్రతి పేదవారి కోసం ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని , నెలాఖరులోగా (31 తేదీ ) ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని, 500 మందికి ఒక సర్వేయర్ ఉంటారని ప్రతి ఒక్కరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైతే సొంత స్థలంలో ఉంటారో వారి ఇంటి ఫోటో తీసి యాప్ లో నమోదు చేస్తారని , ఇందిరమ్మ ఇంటికి మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారని, ఎవరి ఇళ్లు వారే నిర్మించుకునే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు, ప్రజాపాలన లో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తిస్తున్నారని, దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు.

# సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జెఏసి కమిటీ ఏర్పాటు

తెలంగాణ ఉద్యమకారుల సూర్యాపేట జిల్లా జెఏసి అధ్యక్షునిగా కోడి సైదులు యాదవ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండపల్లి కళ్యాణ మండపంలో ఎన్నికైంది. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా కోడి సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్, కె భారిఖాన్, ఉపాధ్యక్షులుగా ఎస్కే సయ్యద్, సారగండ్ల వెంకటమ్మ ,మామిడి శెట్టి అంజయ్య, కార్యదర్శిగా జలగం మధుకర్, అధికార ప్రతినిధిగా పులుగుజ్జు రామచంద్రయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె, గోపి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ ను సాధించామని 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన లో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే ఆదుకోవాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తాలనని కోరుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు వినతిపత్రం అందజేసిన

సూర్యాపేట మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మున్సిపల్ కార్మికుల సమస్యల పై అసెంబ్లీ లో లేవ నెత్తి వేతనం పెంపు కు కృషి చేయాలని బి ఆర్ టి యు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో మంగళవారం టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీర్ ని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంపటి గురూజీ నాయకత్వం లో సూర్యాపేట మున్సిపల్ కార్మికులు కేటీర్ ని కలిసారు. ఈ సందర్బంగా బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ గారికి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి కి సమస్యలు వివరిస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే గత మూడు సంవత్సరాల క్రితం 30% పిఆర్సి తరువాత కార్మికుల కు ఏలాంటి వేతన పెంపు జరగ లేదని, కనీస వేతనం 26000/- వేలు ఇవ్వాలని, సూర్యాపేట మున్సిపాలిటీ లో గతం లో పెండింగ్ లో ఉన్న 18నెలల పిఎఫ్ అమౌంట్ మరియు పెండింగ్ ఇస్ ఐ అమౌంట్ మరియు 2024సంవత్సరం ఫిబ్రవరి నుండి 10నెలలు పీఎఫ్ ఈఎస్ఐ అమౌంట్ కార్మికుల ఖాతా లోనేటికీ జమ చేయడం లేదని అన్నారు. మున్సిపల్ కార్మికులు అంటే సులకన భావం ఉన్నదా అనే భావించాల్సి వస్తుందని, సమస్యల తీవ్రతను అధికారులకు కార్మికులు ఎన్నిసార్లు చెప్పుకుని మొరపెట్టుకున్న మున్సిపల్ కమీషనర్ కు చీమకుట్టి నట్టు కూడ లేదని అన్నారు. గతం లో పోరాడి సాధించుకున్న క్యాజువల్ లీవ్స్ కూడ అమలు కావడం లేదని అన్నారు. ఇటీవల కార్మికుల పై అధికారుల వేధింపులు ఎక్కువఅయినవి, కొందరి కార్మికుల పై కక్ష పూరితంగా రోజుల తరబడి పని లోకి తీసుకోకుండా వేధించిన పరిస్థితి సూర్యాపేట లో ఉందని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సకాలంలో జమ చేయక పోవడం వలన కార్మికుల నష్ట పోతారని గురూజీ వివరించారు. సమస్య పై స్పందించి కేటీర్, జగదీష్ రెడ్డి తప్పకుండా కార్మికులకు న్యాయం జరిగే విదంగా వేతనం పెంపు, ఇతర సమస్య ల పరిష్కారం కొరకు అసెంబ్లీ లో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట మున్సిపల్ కార్మికులు సోమయ్య, వేంకటాద్రి, బిక్షం, నాగేశ్వరావు, దాసు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలు నిర్మించాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 17హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి తిరుపతి అధికారులను డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ శాయంపేట నుండి ఆత్మకూరుకు వెళ్లే రహదారి వెంట సైడ్ డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నదని అన్నారు. రోడ్డు నిర్మించి సంవత్సరం గడిచిన పాలకులు, అధికారులు డ్రైనేజీలు నిర్మించాలనే ఆలోచన లేకుండా పోయారని అన్నారు. ఇళ్లలో నుండి వచ్చే వ్యర్థపు మురుగునీరు రోడ్డుపైనే ప్రవహించడం వల్ల దోమలు, ఈగలు ఇండ్లలోకి చేరి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డుపై నీరు చేయడం వలన పాకురు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని వాడలలో మిషన్ భగీరథ పైప్ లైన్ లేదని అన్నారు. త్రాగునీరు లేక బావి నీరు త్రాగడం వలన ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నదని అన్నారు. అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరంజీవి, మండల ఉపాధ్యక్షులు పల్లెబోయిన అభి, సహాయ కార్యదర్శి దాసరి ఉమేష్ పాల్గొన్నారు.

## చలో రాజ్‌భవన్‌ను విజయవంతం చేయాలనీ జగదీశ్వర్ గౌడ్ పిలుపు



శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 17 (ప్రజాగొంతుక) : అమెరికాలో గౌతమ్ అదానిపై వచ్చిన ఆర్థిక ఆరోపణలు, మణిపూర్ లో వరుసగా జరిగిన అల్లర్లు, విధ్వంసాలు తదితర అంశాలపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రదర్శనకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. బుధవారం ఉదయం 10 గంటలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం ఖానామెట్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా కదలి వెళ్దామని, తరువాత నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీగా జన సమీకరణ ఉంటుందని అన్నారు. అనంతరం రాజ్ భవన్ కు తరలివెళ్లడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఈనెల 21న ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయాలి




వలిగొండ డిసెంబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి ఈనెల 21న హైదరాబాదులోని సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకాల పోరం నాయకులు అన్నారు మంగళవారం వారు మాట్లాడుతూ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగుఅంజయ్య. జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య మండల అధ్యక్షులు మారగోని. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులపై అక్రమంగా పెట్టిన కేసులును ఎత్తివేయాలి



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 17హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మాట్లాడుతూలగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి,వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించిన విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల వీరయ్య మండల పార్టీ నాయకులు కుతాటి రమేష్ బిఆర్ఎస్ యువజన జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి మండల నాయకుల నంతాబాజీ అశోక్, ఆది రెడ్డి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 17హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ పి సునీల్ తెలిపారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సునీల్ మాట్లాడుతూ పశువులు ఎదకొచ్చినప్పుడు లింగ నిర్ధారణీత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడద దూడలు వృద్ధి చెందుతాయని తెలిపారు. గర్భధారణ చూడి పరీక్షలు చేయించుకోవాలని, దూడల్లో నట్టల నివారణ మందులు తాగించడం వల్ల మరణాలు తక్కువగా ఉంటాయని అన్నారు. అదేవిధంగా రైతులు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల్ మిత్రులు కల్లెపు సుదర్శన్, రంజిత్, సుమన్, మధుకర్, గోపు సతీష్, రైతులు పాల్గొన్నారు.




## అన్నదానం చేసి మానవత్వం చాటుకున్న యువకుడు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:17

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా అంగడి బజార్ అక్షర కిరణం స్వచ్ఛంద సేవ సొసైటీ మానసిక వికలాంగులకు హాలియా పట్టణానికి చెందిన నాగరాణి కుమారుడు చింటూ అన్నదాన కార్యక్రమం జరపడం జరిగింది వారికి వారి కుటుంబానికి అక్షర కిరణం వారి ఆశీస్సులు తెలియజేస్తున్నారు ఇలా పుట్టినరోజు చేసుకునే వారు ప్రతి ఒక్కరు వికలాంగులకు సేవ చేసుకొని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నదానం చేసి వికలాంగులకు సహాయం చేయాలని కోరారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండల పరిధిలోని మక్తవెంకటాపూర్ గ్రామం లో మంగళవారం రోజున మాజీ డీలర్ బుచ్య నాయక్ కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, మాజీ ఎంపిటిసి తనయుడు చిలకల శంకర్,రాములు,లక్ష్మన్ నాయక్, జంగయ్య,వెంకట్,గోపాల్,చందర్,రాము,శ్రీను,మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిస్ అయిన మృతుని ఆటో పట్టివేత.

**వలిగొండ డిసెంబర్ : 17 ప్రజా గొంతుక.ప్రతినిధి.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం వై జంక్షన్ వద్ద మంగళవారం రోజు పోలీసులు వాహనాలు తనిఖీలో భాగంగా వానాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్లు లేని బజాజ్ ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా గమనించి దానిని ఆపి అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులని విచారించగా వారు పొంతన లేని సమాధానం ఇవ్వగా వారిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఈ విచారణలో వారి పేరు చెన్న సత్యనారాయణ, చెన్న నరేష్ గా తెలిపారు. వీరు ఇరువురు ఆటో డ్రైవర్ గా ఆటోలను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరి గ్రామం కుమ్మరి బస్తి సుల్తాన్పూర్ అమీన్పూర్ మండలం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు వీరు ఇరువురు 08. 12. 2024 రోజు భువనగిరిలో ఒక ఆటోను కిరాయికి మాట్లాడుకుని వలిగొండ మండలంలోని వేములకొండ గుట్టకు వచ్చి ఆటో డ్రైవర్ కు మద్యం త్యాగించి ఆటోడ్రైవర్ మత్తు లోకి వెళ్ళాక వలిగొండ నుండి భువనగిరి వైపు వెళ్లే రోడ్డు మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఆటో ఆపి ఆటో డ్రైవర్ బెదిరించి ఆటో గుంజుకొని పారి పోయారు. ఆరోజు దొంగలించిన ఆటోను ఆంధ్రాలో అమ్ముకొనుటకు వెళుతుండగా నాగారం వై జంక్ వద్ద వారిని పట్టుకుని విచారించగా నేరం ఒప్పు కున్నందున వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

## రాగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...పెంపుడు జంతువుల మహాప్రస్థానం ప్రారంభం

శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 17(ప్రజాగొంతుక) : పెంపుడు జంతువుల మహాప్రస్థానాన్ని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ ,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో 'పా'మెమోరీస్ పేరుతో రాగ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నందకిషోర్ నిర్మించిన ఈ





శ్మశానవాటికను ప్రారంభించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతు పెంపుడు జంతువుల కోసం స్మశాన వాటికను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన నందకిశోర్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. 500 గజా స్థలాన్ని స్థలన్ని జి జిహెచ్ఎంసి పా మెమరీస్ కు కేటాయించింది. మూగ జీవులు కూడా మనుషుల లాగే విశ్వాసంగా ఉంటాయని, అవి మృతి చెందితే ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా వాటిని కూడా దహనం చేయడం కోసం, పర్యావరణ కాలుష్యం దెబ్బతినకుండా ఆధునిక హంగులతో దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జంతు ప్రేమికులకు ఇదో చక్కటి అవకాశంగా మారనుందని తెలిపారు. కేవలం పెంపుడు జంతువులే కాకుండా కుక్కలు, పిల్లులు, కుందేలు, పక్షులు వంటి పెంపుడు జంతువుల అంత్యక్రియలు ఇక్కడ దహనం సంస్కారాలు నిర్వహిస్తామని నిర్వాహకులు నందకిశోర్ తెలిపారు. 2500 రూపాయల చార్జీతో ఈ సేవ అందించబడుతుంది. ఈ సౌకర్యం ద్వారా జంతు కళేబరాలు సుమారు 45 నుంచి 60 నిమిషాల్లో బూడిద అవుతాయి. ఆధునిక గ్యాస్ ఆధారిత విధానంతో పనిచేసే ఈ వ్యవస్థలో బయటకి పొగ కూడా బయటకు రాదు, ఇది పూర్తిగా పర్యావరణహితంగా ఉంటుంది. ఈ మహాప్రస్థానం జంతువులకూ గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరిపే లక్ష్యంతో రూపొందించబడింది. పెంపుడు జంతువుల యజమానుల ఆవేదనకు తగిన సంతృప్తిని అందిస్తూ, క్రిమికారం కూడా మర్యాదపూర్వకంగా జరిగేలా ఈ సౌకర్యం అందుబాటులోకి తెచ్చారు. పెంపుడు జంతువుల స్మశాన వాటిక ఏర్పాటులో ఆధునిక హంగులు వినియోగించి, పర్యావరణ కాలుష్యం తగ్గించడం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నిర్వహకులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాం అని చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమం నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమగ్ర సర్వ శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగ, కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

**పాలడుగు నాగార్జును- కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్**



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: డిసెంబర్:17తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మెరకు సమగ్ర సర్వ శిక్ష ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారుమంగళవారం రోజున నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించి మాట్లాడటం జరిగిందిఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ ,కార్మికులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మరియు రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారూ. గత 18 సంవత్సరాల నుండి సర్వ శిక్ష ఉద్యోగులు 19600 మంది పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని మరియు కృషిని అందిస్తున్నారని అన్నారు. ఈ రంగంలో వివక్ష,ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలా వరనని. వీరి స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగి కి జీవిత బీమా 10 లక్షలు ,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హనుమకొండ సభలో ఇచ్చిన హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగుల ను వెంటనే రెగ్యులైజేషన్ కు కావలసిన చర్యలను చేపట్టాలని అనేకమార్లు ముఖ్యమంత్రిని వివిధ రాష్ట్ర ,జిల్లా అధికారులకు విన్నవించినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాలేదని అన్నారు. ఓడాక్కినంక ఓడ మల్లయ్య ఓడ దిగినాక బోడి మల్లయ్య లాగా పరిస్థితి ఉందని అన్నారు. న్యాయమైన పోరాటానికి వీరు చేస్తున్న పోరాటానికి కెవీపీయస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, వివిధ కేటగిరి ల ఉద్యోగులు పాల్గొన్నారు

## తెలంగాణ తెచ్చిన ఉద్యమకారుల ను గుర్తించి ఆదుకోవాలి

**ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి**

**తెలంగాణ ఉద్యమకారుల జేపిసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి**



ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్17) సూర్యాపేట: ఎంతో మంది ఉద్యమకారుల త్యాగాలు, బలిదానాలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ళు పాలించిన కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారులను విస్మరించారని అందుకే ఉద్యమకారులమంతా ఏకమై కేసీఆర్ ను గద్దె దింపామని ఉద్యమకారులను విస్మరించే ఏ ప్రభుత్వానికైనా తగిన గుణపాఠం చెబుతామని ఉఆదుకోవాలను గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. మంగళవారం స్థానిక బ్రాహ్మణపల్లి ఫంక్షనహాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 12వందల మంది అమరులు బలిదానాలు చేసుకుంటే ఎవరి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు.



మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్ళు, నిధులు, పదవులు అన్ని కేసీఆర్ ఇంటికే పోయినాయన్నారు. ఉద్యమకారులు సమస్యలు పరిష్కరించాలని కోరేందుకు వెళితే తగిన సమయం ఇచ్చే పరిస్తితి లేకుండా పోయిందని అందుకే ఉద్యమకారులమంతా ఏకమై కేసీఆర్ను ఫామ్ హౌజ్కు పంపినమన్నారు. ఉద్యమకారుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గుర్తులు మార్చడానికి విగ్రహాలు పెట్టడానికి ప్రజలు మీకు అధికారం ఇవ్వలేదని మా బతుకులు మార్చాలని ప్రజలు అధికారం కట్టబెట్టారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అమరులను వారి తల్లిదండ్రులను, ఉద్యమకారులను పట్టించుకొని వారి సమస్యలు పరిష్కరించకుంటే తగిన బుద్ధి చెబుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులను స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి పెన్షన్ కల్పించాలని, ఇంటి స్థలంతో పాటు ఇంటినిర్మాణం చేయాలని, ఉచిత ప్రయాణం, వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కమిటీలను పూర్తి చేసుకొని పెద్ద ఎత్తున పాదయాత్రను చేపడుతామన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, మలిదశ తెలంగాన సంక్షేమ సంఘం పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సూర్యాపేట జిల్లా జేఏసీ అధ్యక్షులుగా కోడి సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె.బారీఖాన్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె.సయ్యద్, సారగండ్ల వెంకటమ్మ, మామిడిశెట్ట అంజమ్మ, కార్యదర్శి జలగం మధుకర్, అధికార ప్రతినిధిగా పులిగుజ్జు రామచంద్రు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కె.గోపి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పిడమర్తి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కె.యూసుఫ్ షరీఫ్, ఉపాధ్యక్షులుగా తండు దేవిక, ఆవుల అంజయ్య, అధికార ప్రతినిదిగా మామిడి శోభన్ బాబు, లక్కపాక కృష్ణ, కార్యదర్శిగా మేడబోయిన గంగయ్యలను ఎన్నుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులు కోడి సైదులుయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల సోమయ్య, మంచాల వెంకటస్వామి, ఖమ్మంజిల్లా అధ్యక్షులు మాదాసు శ్రీనివాసరావు, చంద్రన్నప్రసాద్, కారింగుల వెంకన్న, బొమ్మిడి లక్ష్మీనారాయణ, కోతి మాదవి, కుసుమ సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ప్రత్యేక అధికారి కె.నరేందర్






ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి కె.నరేందర్, జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జి. ప్ర. ప పెద్దపల్లి ఓదెల మండల కేంద్రమునకు ఆకస్మికముగా వచ్చి మండల కేంద్రము లో వున్న కేజీబీవీ స్కూల్ ను తనఖీ నిర్వహించారు, అలాగే ప్రతి గ్రామ పంచాయతీ నందు జరుగు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను మండల కేంద్రం నందు పరిశీలించారు,ఈ సందర్భముగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ,, సర్వే చేసేటపుడు ప్రతి ఒక్క విషయము క్షుణ్ణముగా కుంటుంబ సభ్యుల ద్వార వివరములు సేకరించి ఆన్లైన్ నమోదు చేయాలని తెలిపినారు, ఒక్కరికి కూడ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ లో 25 నుండి 40 వరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమములో ఎంపీడీవో జి. తిరుపతి,ఎం.పీ.ఓ యం. డి షబ్బీర్ పాష, ఏ ఈ పి. జగదీష్, పంచాయతీ కార్యదర్శి వి.చంద్రారెడ్డి మరియు కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కల్వగడ్డ సోమవారం రోజున పాఠశాల కాంప్లెక్స్ స్థాయి మీటింగ్ సమావేశానికి జిల్లా విద్యాధికారి కె రాము సందర్శించారు.ఈ సమావేశంలో విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యా బలపడాలంటే ఉపాధ్యాయులు పిల్లల స్థాయిని గుర్తించి తగువిధంగా విద్యాబోధన జరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యుపి లెవెల్ లో ఆంగ్ల ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా బోధన చేస్తూ ,అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు .ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అడ్డగట్ల శ్రీనివాస్ ,మండల విద్యాధికారి గంగుల నరేష్ , ఏం.ఎన్.ఓ మార్గం రాజేంద్రప్రసాద్ ,సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశం సార్ ,రిసోర్స్ పర్సన్స్ గా పాటిల్ ధరమ్ దీప్, శివప్రసాద్, మహేష్ ,దామోదర్, రణధీర్, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల మండలంలోని జోగన్ పల్లి గ్రామంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి స్వగృహంలో మంగళవారం రోజున అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సతీ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయన తిరుమల గంగాధర్ ఎడ్ల రమేష్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు



# భూమి లేని నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 17:

మెదక్ జిల్లా. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు, బీసీ నాయకులు బండారి గంగాధర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదల కుటుంబాలకు ఏడాదికి 12,000 వేల రూపాయలు, ఏడాదిలో రెండు విడుతలుగా, నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం, డిసెంబర్ 28న మొదటి విడతగా 6,000 వేల రూపాయలు జమ చేయడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని బండారి గంగాధర్ అన్నారు.




# మీసేవ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా కేంద్రంలో బతుకమ్మ కుంట లయన్స్ క్లబ్ లో తెలంగాణ మీసేవ ఫెడరేషన్ అధ్యక్షుడు బైర శంకర్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా మీసేవ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఇందులో భాగంగా ప్రెసిడెంట్ గా ఊరడి సతీష్,వైస్ ప్రెసిడెంట్ గా మల్లెల కుమార్,వంగ భాస్కర్,జనరల్ సెక్రటరీ గా గజ్జి రాజు,జాయింట్ సెక్రటరీ గా ఆకునూరి బ్రహ్మ చారి,కొలిపాక సతీష్,ట్రెజరర్ ఎండి పాషా,గాజులపాటి సరోజన, జాయింట్ ట్రెజరీ బుల్లె సురేష్,ఆర్గనైజేషన్ సెక్రటరీ ముసుకు సందీప్,కల్చరల్ సెక్రటరీ రాయారపు రాజశేఖర్,అడ్వైజర్ గా నల్ల లక్ష్మీపతి,రాపోలు పృథ్వి, ఉమెన్ వివిఈ కోఆర్డినేటర్స్ రచ్చ భవాని,గోనెల పరమేశ్వరి, మీడియా ఇంచార్జ్ దేశ గాని నాగరాజు,గైని అనిల్ కుమార్, స్పోక్ పర్సన్ పడకంటి భాస్కరాచారి,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పొన్నాల శోభన్ బాబు, రాజ్ కమల్,దుడక మధు కుమార్, వైట్ల యాకయ్య,షాగా వేణుగోపాల్, బోయిని మహేందర్ ఎన్నికయ్యారు.

# అంతిమ దశలో కుల జనగణన




ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్17) సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలో కుల జన గణన అంతిమ దశలో ఉందని తెలంగాణలోని మహబూబ్ నాగర్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ జంతర్ మంతర్ లోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నా కు మల్లు రవి మంగళవారం సంఘీభావం తెలిపి హాజరై మాట్లాడారు. ఒకప్పుడు కులగణన కొరకు చొక్కాలు చింపుకున్న బిజెపి నాయకులు బిజెపి ప్రభుత్వం నేడు కులగణన ను విస్మరిస్తుందని మండిపడ్డారు. రాహూల్ గాంధీ హామీ ఇచ్చారని తెలంగాణ రాష్ట్రంలో కుల జన గణన అంతిమ దశలో ఉందని అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ సుధీర్ఘ కాలంగా చేస్తున్న పోరాటం వృధా కాదని నరేందర్ గౌడ్ పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం అనుకూలంగా ఉందని త్వరలోనే నరేందర్ గౌడ్ ఆశయం నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. చలి తీవ్రత అధికంగా ఉన్నా చలి కాలంలో ఢిల్లు లో లక్ష్యం కొరకు వచ్చిన అందరికీ నమస్కారములు తెలియజేశారు. కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరి గాని భిక్షపతి గౌడ్,కలాల్ నర్సింహులు, రాష్ట్ర నాయకులు,,వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కొండ దంపతుల వీరాభిమాని ఎండి యాకూబ్




ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా ప్రతినిధి:ఈ రోజు 39 వ డివిజన్ లో ఒకరు తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు. కొండా వీరాభిమాని ఎండి.యాకూబ్ రోడ్ మీద బైక్ పై వెళ్తుండగా మొబైల్ ఫోన్ తనకు దొరికింది. అయితే కొండా వీరాభిమాని యాకుబ్ మానవత్వంతో ఆ ఫోన్ ను స్థానిక మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో అప్ప జెప్పారు. పోలీస్ సిబ్బంది ఆ ఫోన్ ఎవరిదో తెలుసుకొని వారిని స్టేషన్ కి పిలిపించి ఫోన్ పోగొట్టుకున్న వారికీ ఫోన్ ఇప్పించారు.పోగొట్టుకున్న తన ఫోన్ తనకు ఇప్పించడంతో ఆనందంతో సదరు వ్యక్తి కొండా వీరాభిమాని ఎండి.యాకుబ్ కు ధన్యవాదాలు కృతజ్ఞతలు చెప్పాడు. మానవత్వంతో మంచి పని చేసిన ఎండి. యాకుబ్ ను పోలీస్ సిబ్బంది అభినందించారు

# ఐఐటి బాంబే నందు 17 డిసెంబర్ నుండి 20 డిసెంబర్ వరకు పోటీలు



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ ఐఐటీ బొంబాయి నిర్వహణలో అటల్ లాబ్స్ నిర్వహిస్తున్న యంగ్ ఇన్నోవేటర్స్ న్ని ఏఐ ( ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ రోబోటిక్ ) జాతీయస్థాయిలో ప్రోత్సహించడానికి 7 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న బిఎల్ఐఎక్స్ -అతోన్ ఐఐటీ బాంబే లో పాల్గొనడానికి మన రాష్ట్రం నుండి త్రినిటీ పాఠశాల నుండి ఎనిమిది మంది విద్యార్థినీ విద్యార్థులు (4 బాలికలు,4 బాలురు ) ఇన్నోవేటర్స్ ను ఎన్నుకోవడం జరిగింది.వారు ఐఐటి బాంబే నందు 17 డిసెంబర్ నుండి 20 డిసెంబర్ వరకు జరుగు పోటీ నందు ఏ ఐ %ఁ% రోబోటిక్స్ లో వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి బయలుదేరినారు. వారందరినీ పాఠశాల తరపున చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ %ఁ%ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, మెంటార్స్ మార్స్ నందిని లక్ష్మణ్, రజిని, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వారి ప్రదర్శన ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు.

# స్టాలిన్ పై ఆరోపణ మానుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:నగరంలోని 14 వ డివిజన్ ఎస్సార్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ పై చేసినా ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అదుప ప మహేష్ తీవ్రంగా ఖండించారు ఇటీవల కొంతమంది ఆరోపణలు చేశారు భూ కబ్జాదారుడని ఎస్సార్ నగర్ లో కొన్ని ఫ్లాట్లు ఉన్నాయని కొంతమంది ఆరోపణలు చేశారు ఇట్టి విషయంలో భాగంగా ఎస్సార్ నగర్ శాఖ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్ మాట్లాడుతూ కొంతమంది నాపై ఆరోపణలు చేశారు కానీ ఇవాళ వరంగల్ ఎమ్మార్వో గ్రామానికి విచ్చేసి మాట్లాడుతూ ఎస్సార్ నగర్ విషయంలో కొంతమంది నేను ఎదుగుదల చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో ప్రచారం చేశారు ఇట్టి నేపాధ్యంలో భాగంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా సర్వే చేపట్టడం జరిగింది దీనిలో ఖాళీ స్థలంలో ఉన్న ప్లాట్లను ప్రభుత్వ స్థలంలో భాగంగా పరిశీలించి జిల్లా కలెక్టర్ వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లి నిజమైన లబ్ధిదారులు గుర్తించి ఇల్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ప్రభుత్వ అధికారులు స్పందించి ఖాళీ స్థలంలో ఉన్న ప్లాట్ లను బోర్డులతో స్థలాలపై బోర్డులు కేటాయించడం జరిగింది గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుమాముల సిఐ రాఘవేందర్ మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్. మాజీ సోషల్ మీడియా రాష్ట్ర అదుప మహేష్. మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య. వివిధ అన్ని గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

## 29 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..గుర్రంపోడు మండలంలో మంగళవారం జూనూతుల, తానేదార్పల్లి గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని గుర్రంపోడు పోలీసులు పట్టుకున్నారు. జునూతుల సమీపంలో కొర్ర నాగరాజు అనే వ్యక్తి బోలగాని ఆంజనేయులు అనే వ్యక్తి వద్ద 38 బస్తాల(19 క్వింటాళ్లు) బియ్యం తన ఆటోలో వేసుకుని వెళ్తుండగా గుర్రంపోడు ఎస్ఐ మధు ఆధ్వర్యంలో పట్టు కున్నారు. నాగరాజు ఇచ్చిన సమాచారం మేరకు తానేదార్ పల్లిలో పాంపాటి అశోక్ వద్ద పది బస్తాలు, గార్లపాటి వెంకటేశ్వర్లు వద్ద 10 బస్తాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## చలో రాజభవన్ ను విజయవంతం చేయండి

గజ్జ చందు సోషల్ మీడియా కో కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ వరంగల్



ప్రజా గుంతక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:అమెరికాలో గౌతమ్ ఆదానీ పై వచ్చిన ఆరోపణలు అలాగే మణిపూర్ లో జరిగిన అల్లర్లు ఇలాంటి అంశాలపై ఏఐసీసీ పిలుపు మేరకు చలో రాజ్ భవన్ ను విజయవంతం చేయాలని సోషల్ మీడియా కో కన్వీనర్ గజ్జ చందు పార్టీ శ్రేణులు కోరారు టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద భారీ జన సమీకరణ తో రాజభవన్ వరకు ప్రదర్శనగా చలో రాజభవన్ కార్యక్రమం నిర్వహించనున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క గారు ఎఐసిసి ఇన్చార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్ని గారు మంత్రులు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు పాల్గొననున్నందున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గజ్జ చందు కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుకు న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధిలి హనుమకొండ దీపిక గార్డెన్లో ఆకుల పెల్లి గౌతమ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి పాస్టర్లు బంధుమిత్రులు దీవెనలు అందించారు




# భవిష్యత్తు ఎర్రజెండాదే

### ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడమే నిదర్శనం

### /సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్ ప్రపంచంలో అనేక దేశాల్లో పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేసి కమ్యూనిస్టులను అధికారులకు తీసుకొచ్చారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ లు అన్నారు. చౌటుప్పల్ ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మూడవ మహాసభల్లో చివరి రోజైన మంగళవారం ముఖ్య అతిథులుగా మహాసభలో పాల్గొని వారు మాట్లాడుతూ పక్కనున్న శ్రీలంకలో, నేపాల్ లో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారని ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో పెద్ద పార్టీగా అవతరించిందని, జర్మనీ స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను కమ్యూనిస్టులు గెలిచారని అన్నారు. అమెరికా చుట్టూత ఉన్న వెనిజులా, అర్జెంటీనా లాంటి దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చారన్నారు. ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయిస్తూ తన సంక్షేవాన్ని ఇతర దేశాలపై రుద్దుతూ పూట గడుపుతుందన్నారు. దాన్ని అంటగాగుతున్న భారతదేశం అమెరికా కనుసన్ననల్లో కొనసాగిస్తుందని దేవుడి పేరుతో రాజకీయాలు చేసి అయోధ్యలో రామ మందిరం నిర్మాణం చేసి ప్రారంభించినా మొన్న జరిగిన ఎన్నికల్లో అక్కడి ప్రజలు ఓడించారన్నారు. బిజెపి అనుసరిస్తున్న విభజన రాజకీయాలను తిప్పికొడుతూ వర్గ ఉద్యమాల్ని పెంచాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతా ఏ ఒక్క గ్యారెంటీని అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, పెన్షన్ల రెట్టింపు, ప్రతి మహిళకు 2500 రూపాయలు, పెళ్ళికానుక ఇలాంటి వాటిని అమలు చేయలేదన్నారు. ఈ మహాసభల్లో జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, పైల్ల ఆశయ్య, సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింలు, మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, దోనూరు నర్సిరెడ్డి, దాసరి పాండు, మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి

## పత్రం ఇస్తూ నిరసన..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం లగచర్ల రైతులకు జరిగిన అన్యాయాలను సరిదిద్దే దాకా,వారిపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకునే వరకు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతన్నలకు క్షమాపణ చెప్పేదాకా భారాస పోరాటం కొనసాగుతుంది' అని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి,వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ భూమిని కాపాడుకునేందుకు,ప్రభుత్వం గుంజుకుంటే ఇవ్వబోమని చెప్పినందుకు లగచర్లకు చెందిన గిరిజన,దళిత, బలహీనవర్గాల రైతులను జైల్లో పెట్టడంతో పాటు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.'లగచర్ల రైతులు నెల రోజుల నుంచి జైలులో ఉన్నారు. ఆ గిరిజన రైతులకు సంకెళ్లు వేసి,యావత్ రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుస్తోంది అని ఆరోపించారు.ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణ చందర్, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, ఈదులకంటి ప్రతాపరెడ్డి, సిద్ధిరామిరెడ్డి, పర్వతం మధు ప్రసాద్, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, గంధ మల్ల నరేందర్, శివకుమార్ గౌడ్, సందీప్ గౌడ్, అజీమ్, గోవర్ధన్ రెడ్డి , వడ్డేపల్లి యకం రెడ్డి, గుర్రపు రమేష్ ,వినోద్, మల్లయ్య ,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

### మాదిగ మిత్ర మండలి జిల్లా

## కార్యాలయం ప్రారంభోత్సవం



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి పట్టణంలో మాదిగ మిత్ర మండలి (మాదిగల సామాజిక రాజకీయ ఐక్యవేదిక) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం జరిగిందనిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య హాజరై మాట్లాడుతూ, జాతిని జాగృతం చేయాలన్న సంకల్పంతోటి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల గ్రామ కమిటీలు ఏర్పాటు మా ఆలోచన దీని యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు, రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన మా జాతిని జాగృతం చేస్తూ ఆది జాంబవంతుని చరిత్ర ఆరంజ్యోతి మా ఆడపడుచు, చరిత్ర కలిగిన రాజరికంలో ఉన్నము, గ్రామ సేవకులకు ఉండి సబ్బండ వర్ణాన్ని కాపాడే జాతి మాది ఈ దేశము నాకు రుణపడి ఉన్నది చెప్పులు కుట్టినటువంటి చేతులతో చరిత్ర రాయబడ్డా మా తాత అంబేద్కర్ మాకు వచ్చేటువంటి ఫలాలు అందకుండా కొంతమంది గద్దలాగా కొట్టుకు పోతున్నారు అని అన్నారు మాదిగ మిత్ర మండలి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూష్పక సంతోష్ మహారాజ్ మాట్లాడుతూ, ఎస్సి సంచార కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు రాజకీయ అవకాశాలను కల్పించాలి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎస్సీ ఎస్టి బిఎస్ రిజర్వేషన్ నుండి కోతవిధించి ఇవ్వకుండా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను జనరల్ కాటగిరి నుండి ఇవ్వాలని ,ఆది మాదిగలు వెనుకబాటుకు గురవుతూనే ఉన్నారని వారిని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు నాటి కాలం నుండి నేటి వరకు మాదిగలు అణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆధునిక కాలంలో అనేక రంగాలలో టెక్నాలజీలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ రాష్ట్రం మాదిగలకు పరిశ్రమలలో సంక్షేమ పథకాలలో అనేక వివక్షత జరుగుతుందని. ప్రతి గ్రామంలో నూటికి 90 శాతం మంది మాదిగలు లేని పల్లెలు లేవన్నారు, తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం మాదిగలు ఉన్నప్పటికీ ఏడు శాతం సింగిల్ క్యాస్ట్ గా ఉన్నోళ్ళకి ఏడు పదవులు లభిస్తున్నాయని 12 శాతం మాదిగలు తెలంగాణలో ఉన్నప్పటికీ ఒక్క మంత్రి పదవిని ఇవ్వడం వివక్షన్నారు , జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు కల్పించాలన్నారు ,అదేవిధంగా ప్రముఖులు , కవులు , కళాకారులకు మాదిగలకు సగభాగం కేటాయించాలన్నారు , మాదిగలను గుర్తించి వారికి 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వర్తింపజేయాలని , ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చిందని వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు , నేటికీ మూడు పూటలా అన్నం దొరకని మాదిగలు ఎంతోమంది ఉన్నారని నేటికీ 70 శాతం మంది ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారని వారికి 1 రూపాయ కిలో బియమే వారి జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు , కాంగ్రెస్ మెనూపేస్తాలో ప్రకటించిన విధంగా జనవరి నుండి సన్నబియ్యాన్ని ఇచ్చి వారి ఆకలిని తీర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో రామంచ గంగారం, గొల్లపల్లి నరసయ్య గొల్లపల్లి దుర్గయ్య, జిల్లా నాయకులు గొర్రె రాజు, కాల్వలా రాయమలు, ఉప్పులేటి పర్వతాలు, దాసరి ఎల్లయ్య, ఫార్ములా శ్యామ్ముళ్ళ శ్యామ్, ప్రభుదాస్, మాతంగి కుమార్, రాంపల్లి స్వామి, నాతరి ప్రభాకర్, కొండ స్వరూప, బత్తుల రజిత, బుష్ శారద, బత్తుల చంద్రమౌళి, చొప్పదండి సత్యం, బోయిని కృష్ణబాబు, మంద రాజయ్య, మహంకాళి శంకర్, సంకనపల్లి లక్ష్మయ్య,కాల్వల లగల్, రావణ్ శ్రీనివాస్, మహిళ నాయకురాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దారి ఇప్పించాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ఓదెల మండల కేంద్రంలో రేవులకుంట చెరువు ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి ఇప్పించాలని అదే గ్రామానికి చెందిన తాటికొండ రమేష్,తాటికొండ కృష్ణమా చారి,తాటికొండ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.దారి విషయంపై ఓదెల తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు.దారి ఆక్రమణ వల్ల రైతులు పంటపొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి సర్వే నెంబరు 943 లో భూములకు వెళ్ళడానికి దారి ఇప్పించాలని కలెక్టరును కోరారు.

### పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్

## పోలీసుల ఆకస్మిక దాడి.



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేష్ మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామ శివారు ప్రాంతంలో, కొంతమంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్ళని పట్టుకుని వారి వద్ద నుండి 10480/- రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం సుల్తానాబాద్ పోలీస్ వారికి అప్పగించడం జరిగిందని తెలిపారు.

# కవాతు విజయవంతం చేయాలి...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు కళానాయకుల కవాతులో మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని,వారు చేపట్టనున్న కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని భరత్ కోరారు.దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలిపారని అన్నారు.ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందన్నారు. అన్ని ఉద్యమాల్లో రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని చెప్పారు.ఎన్నో మంచి చెడులలో ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని,ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని పేర్కొన్నారు.కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు.ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మాదిగ మేధావులు,ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తామని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని మాదిగలు,మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్,మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్,ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు,నాయకులు అంబాల రాజేందర్,వడ్డేపల్లి బాలన్న, డప్పు కళాబృందాల పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,మడిపల్లి దశరథం,ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి అంజు,ప్రజా గాయకులు ఏట రవన్న,గాజుల రమేష్,గోదావరి కళా సంఘాల జాయింట్ సెక్రెటరీ అగ్గిమల్ల కొమురయ్య,డప్పు కళా సంఘాల నాయకులు,ప్రజా గాయకుడు తూండ్ల రాజయ్య,సిరిసిల్ల శంకర్, బర్ల తిరుపతి,వడ్లకొండ రవి వర్మ, కొండ్ర సునీత,ఏట మమత,పొట్ల రమేష్,మామిడి విష్ణు,అక్కపాక మహేష్,ఏట సంపత్,గడ్డం రామచంద్రం,దూడపాక సతీష్,చిలుముల వెంకటస్వామి,తదితరులు పాల్గొన్నారు.


WELCOME
Happy Birthday
Sanvika Reddy
Invited by
Chinthala Sudhakar Reddy Swarupa
Raju Reddy (Raju) - Kavya